ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office: Three Lines—72126

Regd. No. H/SD-6.

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

సంపుటి : 14 సంచిక 156 • సికిందరాబాద్ 13—3—1974 బుధవారం • 4 పేజీలు : 14 పైసలు

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1974 జనవరి 1 నుంచి

క్యాబినెట్	249 సెం. మీ. వరకు సెం. మీ. 16	4.40
కంట్రాక్టు	250 సెం. మీ. 12 నెలలకు	3.80
కంపెనీ డెండర్లు, కోర్టు నోటీసులు		5.50
కంపెనీ అర్థశోషణ్యాపారాలు సెం. మీ.		4.40
ప్యానల్స్, క్యాబినెట్		88.00
కంట్రాక్టు 120 ప్యానల్స్ 12 నెలలు		27.50

(సర్‌చార్జి 20% అదనం)
వివరాలకు: అడ్వర్‌టైజ్‌మెంట్ మేనేజర్

బెంగాల్ ల్యాంప్స్
జి.వి. పరశురామ్ & కో.,
హైదరాబాద్. A.P.

రాష్ట్రంలోని అన్ని హరిజన కుటుంబాలకు ఆర్థిక సహాయంకోసం పథకం

వెనుకబడిన తరగతుల విద్యార్థుల హాస్టళ్లలో భోజనఛార్జీల హెచ్చింపు

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, మార్చి 12

రాష్ట్రంలో షెడ్యూల్డుకులాలు, తెగలు, ఇతర వెనుకబడిన తరగతుల కాలేజీ విద్యార్థుల కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న హాస్టళ్లలో భోజనం ఛార్జీలను హెచ్చించారు.

ఈ హాస్టళ్లలో భోజనం ఛార్జీ ప్రస్తుతం విద్యార్థికి 40 రూపాయలు ఉన్నది. దీనిని ఇపుడు 50 రూపాయలకు హెచ్చించారు. అయితే 60 రూపాయలు లేక అంతకు తక్కువ స్కాలర్‌షిప్‌లు లభించే షెడ్యూల్డుకులాలు, తెగల కాలేజీ విద్యార్థులు నెలకు 40 రూపాయలే చెల్లిస్తారు. మిగతా 10 రూపాయలను ప్రభుత్వం సబ్సిడీ రూపంలో ఇస్తుంది.

60 రూపాయలకంటే ఎక్కువ స్కాలర్‌షిప్ లభించే విద్యార్థులు తమ స్కాలర్‌షిప్‌లో మూడింట రెండువంతులు భోజనం ఛార్జీలకు చెల్లిస్తారు. మిగతా మొత్తాన్ని ప్రభుత్వం సబ్సిడీ రూపంలో చెల్లిస్తుంది.

ప్రధానితో ముస్లిమ్‌ల ప్రతినిధివర్గం చర్చలు

న్యూఢిల్లీ, మార్చి 12 (పి.టి.ఐ)

షేక్ అబ్దుల్లా నాయకత్వాన ముస్లిమ్‌ల ప్రతినిధి వర్గం [illegible] ప్రధాని ఇందిరాగాంధీతో [illegible] కలసి కూడా పలువిధాల సమస్యలను వివరించారు.

అల్పసంఖ్యాక వర్గాలవారికి ప్రత్యేకంగా కొన్ని సమస్యలు ఉన్నాయనీ, వివక్షతకు గురియవుతున్నట్టు భావిస్తున్నారనీ అందువల్ల వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించడానికిగాను ఒక కమిషన్‌ను ఏర్పాటు చేయాలనీ ఆ ప్రతినిధి వర్గం కోరింది.

అల్పసంఖ్యాక వర్గాల వారి కోసం ఒక కమిషన్‌ను ఏర్పాటు చేసే విషయాన్ని పరిశీలించవచ్చునని అయితే అనధికారికంగానే సంపూర్ణ కృషి జరగడం మంచిదని ప్రధాని చెప్పినట్టు తెలుస్తున్నది.

మూడు సంవత్సరాలలో అమలుకు కార్యక్రమం

సంక్షేమశాఖ హాస్టళ్లలో మరి ఐదువేల మంది విద్యార్థులకు సదుపాయం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, మార్చి 12

రాష్ట్రంలోని పన్నెండు లక్షల హరిజన కుటుంబాలకు ఆర్థికంగా తోడ్పడే కార్యక్రమాన్ని ఇటీవల ప్రభుత్వం ఏర్పరచిన షెడ్యూల్డుకులాల ఆర్థిక కార్పొరేషన్ మూడు సంవత్సరాలలోగా చేపట్టుతుంది. ఈ కార్యక్రమం కింద ప్రతి ఒక్క హరిజన కుటుంబానికి ఆర్థిక సహాయం లభిస్తుంది.

పౌర సంక్షేమ మంత్రి కాలం శ్రీ రామమూర్తి పత్రికా విలేకరులకు నేడు ఈ సమాచారాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమం వివరాలను రూపొందించి ఉన్నారని ఆయన చెప్పారు.

ఈ కార్పొరేషన్ తాలూ రుణం క్రింద రాష్ట్ర ప్రభుత్వం 58 లక్షల రూపాయలను [illegible] ప్రభుత్వం [illegible] సంవత్సరాలపరి 63 లక్షల రూపాయలను ఇవ్వగలదు.

హరిజన సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం కేటాయించిన నిధులలో వెల్లడి పరిపాలనలు పంచాయతీ సమితులు వినియోగించుకొనవని దానాపు మూడు కోట్లున్నాయి. ప్రభుత్వం ఈ నిధులను కూడా కార్పొరేషన్‌కు బదలాయించనున్నదని ఇందువల్ల [illegible] ఇతర ఆర్థిక సంస్థలనుండి కార్పొరేషన్ నిధులను సమకూర్చుకొని తన కార్యక్రమాలను అమలుపరచడానికి వీలవుతుందని ప్రభుత్వం భావిస్తున్నదని మంత్రి అన్నారు.

వచ్చే ఆర్థిక సంవత్సరం నుండి సాంఘిక సంక్షేమశాఖ నిర్వహించే హాస్టళ్లలో మరి 5 వేల మంది విద్యార్థులకు వసతి కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం గైకొన్నది.

ప్రతి సంవత్సరం సెప్టెంబర్ మాసాంతంలోగా విద్యార్థులకు సాంఘిక సంక్షేమ స్కాలర్‌షిప్‌లు మంజూరయ్యేటట్లుగా ఏర్పాట్లు జరగాలనేదే ప్రభుత్వ అభిమతమని ఆయన అన్నారు. ఈ విషయంలో ఏమైనా జాప్యం జరిగితే బాధ్యులైన అధికారులపై చర్యలు గైకొనగలమని మంత్రి హామీ ఇచ్చారు.

వర్తమాన సంవత్సరానికి స్కాలర్‌షిప్‌లను యీ వెలాఖరులోగా మంజూరు చేయవలసిందిగా కలెక్టరుకు ఆదేశాలను జారీచేసినట్లు ఆయన పేర్కొన్నారు.

సిరియా చర్యలపై భద్రతా మండలికి ఇరాక్ ఫిర్యాదు

బాక్దాద్, మార్చి 12 (రాయిటర్)

తమ దేశంపై పెక్కుచోట్ల సిరియా దాడులు జరిపినదని భద్రతా మండలికి ఇరాక్ విన్నవించింది.

యుద్ధ విమానాలు పౌరులపై సైనిక సంపర్కాలను రష్యాగొట్టాలన్నదే సిరియా నిరాటంకంగా కనిపిస్తున్నదని, ఈనెల 6, 9 తేదీలలో జరిగిన సంఘటనలను ఇరాక్ ఉపేక్షించింది. అయినా విర్రవీగిన దుర్మార్గులకు తగిన శాస్తి చేయలేదు.

ఫ్రెంచి, పాకిస్తాన్ విదేశాంగ మంత్రుల చర్చలు

పారిస్, మార్చి 12 (రాయిటర్)

ఫ్రాన్స్, పాకిస్తాన్‌ల మధ్య సైనిక విషయంలో అవగాహనలో సుముఖతను పెంపొందింపుకొనే విషయమే ఉభయదేశాల మంత్రులు ఈ చర్చలలో పాల్గొన్నారు.

పాకిస్తాన్ విదేశాంగశాఖ సహాయ మంత్రి అజీజ్ అహమద్ ఫ్రెంచి విదేశాంగ మంత్రి, వివిధ సమస్యలను గురించి ఉభయదేశాల మధ్య సహకారానికి దీర్ఘకాలిక ఒప్పందం గురించి చర్చించారని అధికారులు తెలిపారు.

ఆదాయపన్ను చెల్లించని కంట్రాక్టర్ అరెస్టు

విజయవాడ, మార్చి 12 (పి. టి. ఐ)

ఆదాయం పన్నులశాఖ పన్నుల వసూలు విభాగం అధికారులు కృష్ణాజిల్లాలోకోనూరు గ్రామానికి చెందిన పి. దక్షిణామూర్తి అనే కంట్రాక్టరు గుర్తితెలియని వర్తకునికి పన్ను ఆదాయం పన్ను బకాయిలు చెల్లించనందుకు నేడు అరెస్టు చేశారు.

వందితుడు నిజాంపట్నం మండల సెంట్రల్ జైలులో నిర్బంధంలో ఉన్నారని ఆదాయం పన్ను శాఖ ప్రతినిధి చెప్పారు.

ఆర్థికమంత్రి చవాన్ జన్మదినోత్సవం

న్యూఢిల్లీ, మార్చి 12 (పి.టి.ఐ)

కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు తమ 61వ జన్మదినోత్సవం జరుపుకొన్నారు.

రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి, ప్రధాని ఇందిరాగాంధీ ఈ సందర్భంగా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

పలువురు మంత్రులు అభిమానులు నేడు ఉదయం ఆయన నివాసానికి వెళ్ళి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

865 కోట్ల మేరకు అనుబంధ పద్దులు లోక్‌సభలో ప్రతిపాదన

న్యూఢిల్లీ, మార్చి 12 (పి. టి. ఐ)

1973-74 సంవత్సరానికి 865 కోట్ల 68 లక్షల రూపాయల మేరకు అనుబంధ పద్దులను అధికారాల సహాయ మంత్రి శ్రీ కె. ఆర్ గణేశ్ నేడు లోక్‌సభలో ప్రతిపాదించారు.

విద్యుచ్ఛక్తి వాడకంపై 16వ తేదీనుండి మరికొన్ని నిర్బంధాలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, మార్చి 12

విద్యుచ్ఛక్తి సరఫరాలో కోతలను ఈ నెల 16 నుండి హెచ్చించాలని విద్యుచ్ఛక్తి బోర్డు నిర్ణయించింది.

వ్యవసాయదారులకు తగినంత విద్యుచ్ఛక్తి సరఫరాచేసే పంటలను కాపాడేందుకు ఉత్పత్తి వినియోగానికి సరిపోయేందుకు అనువుగా బోర్డు ఈచర్య గైకొంటున్నది.

అయితే గృహ అవసరాలకు విద్యుచ్ఛక్తి వాడకంపై ఎటువంటి ఆంక్షలు ఉండవు.

దక్కెడ, ఇండస్ట్రీ మిల్లులు, లిఫ్టులు, పిండి మిల్లులు మారిచిన గరిష్ఠవిద్యుచ్ఛక్తి అవసరాలపైన, వినియోగించే విద్యుచ్ఛక్తి మొత్తంపైనకూడా 10 శాతం కోత విధిస్తారు ఇప్పటివరకు తమిళులు సూచించిన గరిష్ఠ అవసరాల మొత్తంపైనవే కోత విధిస్తున్నారు.

ఈ ఆంక్షలు తదుపరి ఉత్తర్వులు వెలువడేవరకు అమలులో ఉంటాయని బోర్డు విడుదలచేసిన పత్రికా ప్రకటనలో తెలిపారు.

అధ్యక్షయిత్రి పండుగ కోసం, ఉత్సవాల సందర్భంగా దీపాలు వెలిగించడం కోసం విద్యుచ్ఛక్తిని ఉపయోగించరాదని బోర్డు పేర్కొన్నది. అన్ని నగరాలలోను పట్టణాలలోను ఇళ్ళకు, వాణిజ్యసంస్థలకుకూడా కొన్ని గంటలసేపు విద్యుచ్ఛక్తి సరఫరా నిలిపివేస్తారు.

ఈనెల 16 నుండి కోతలు విధించే నిమిత్తము హైటెన్షన్ పారిశ్రామిక యూనిట్ల వినియోగదారులు బోర్డు అధికారులు ఈనెల 15వ తేదీన లెక్కలు తీసుకుంటారు.

ప్రస్తుతం విద్యుత్ పరిస్థితి మెరుగుపడుతుందని బోర్డు భావిస్తున్నది. అప్పటికి కొత్తగూడెం మూడవ దశలో [illegible] ఉత్పత్తి [illegible] ఉత్పత్తి [illegible] ఇవ్వగలదని అధికారులు తెలిపారు.

జపాన్ విమానాన్ని పక్షపరచుకున్న వ్యక్తి నిర్బంధం

టోక్యో, మార్చి 12 (పి.టి.ఐ)

జపాన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన 747 జంబో జెట్ విమానాన్ని ఒకినావాలోని నహా విమానాశ్రయంలో దిగేముందు తన అదుపు ఆజ్ఞలలోనికి తీసుకున్న ఒక వ్యక్తిని నేడు రాత్రి అరెస్టు చేసినట్లు జపాన్ ఎయిర్‌లైన్స్ సంస్థ ప్రతినిధి ఒకరు పత్రికలకు చెప్పారు.

మొత్తం 425 మంది వ్యక్తులు ప్రయాణిస్తున్న ఈ విమానాన్ని నహా విమానాశ్రయంలో దిగమందు మసుగుచేసుకొన్న ఒక వ్యక్తి బెదిరించి తన అదుపు ఆజ్ఞలలో ఉంచేలాగు చేసుకున్నాడు

విమానాశ్రయ లో విమానందిగినప్పుడు నల్ల పని చేసే ఉద్యోగులుగా వేషాలు ధరించి నలుగురు పోలీసులు వెళ్ళి అతనిని పట్టుకున్నారు

విమానాన్ని వశ పరచుకొన్న వ్యక్తి మొత్తం ఐదున్నర కోట్ల అమెరికన్ డాలర్ల రొక్కం కోరినట్టు అధికారులు వెల్లడించారు.

కత్తి నిర్మూలనలో రాజమల్లు కృషికి పలువురి ప్రశంస

హైదరాబాద్, మార్చి 12 (పి.టి.ఐ)

[illegible] పదార్థాలు, పానీయాలలో కత్తి నిర్మూలనకు [illegible] పరిపాలనలు [illegible] చేస్తున్న కృషిని [illegible] ఇక సమావేశంలో పలువురు ప్రశంసించారు.

శ్రీమతి రోడామిత్రి అధ్యక్షత వహించిన ఈ సమావేశానికి ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ముఖ్యఅతిథి వహించారు.

కత్తిని నిరోధించడానికి తన సాయశక్తులా కృషిసల్పగలనని ఇందుకు అందరి సహకారం కావాలని శ్రీ రాజమల్లు అన్నారు. వైద్యశాఖ డైరెక్టర్ శ్రీ ఎస్. ఆర్. వి. స్వామిని కూడా ఈ సందర్భంలో సన్మానించారు.

ఐదవ ప్రణాళికలో విద్యాసమస్యలపై 15న చర్చాగోష్ఠి

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, మార్చి 12

ఐదవ పంచవర్ష కాలంలో విద్యారంగంలో గరిష్ఠఫలితాలను సాధించే విషయమై మార్చి 15వ తేదీన చర్చాగోష్ఠి పరిశీలిస్తారు.

ఇంటర్‌వెంటర్లలో ఈ చర్చాగోష్ఠి విద్యాశాఖ ఆధ్వర్యాన జరుగుతుంది

గవర్నర్ శ్రీ బందూభాయ్‌దేశాయ్ గోష్ఠిని ప్రారంభిస్తారు

పురుషోత్తమరావును బహిష్కరించడానికి ప్రజాసమితి నిర్ణయం

విధానసభ సభ్యత్వానికి వెంటనే రాజీనామా చేయాలని కార్యవర్గ సమావేశం అభ్యర్థన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, మార్చి 12

తెలంగాణా వ్యతిరేక కార్యకలాపాలు పెంచిపోషిస్తున్న కారణంగా పిన్నపేట నియోజకవర్గానికి చెందిన విధాన సభ సభ్యుడు శ్రీ టి. పురుషోత్తమరావును తెలంగాణా ప్రజాసమితి నుండి బహిష్కరించడానికి నిర్ణయించారు

పక్షసమితి నిర్వహణాధ్యక్షుడు శ్రీ వి. సత్యనారాయణరెడ్డి నేడు ఇక్కడ పత్రికా ప్రతినిధుల సమావేశంలో వెల్లడించారు.

గతఏప్రిల్ ఎన్నికలలో తెలంగాణా ప్రజాసమితి టికెట్టుపై ఎన్నికైన శ్రీ పురుషోత్తమరావు విధానసభ సభ్యత్వానికి వెంటనే రాజీనామా చేయాలని కూడా గత అధికారంలోని సమావేశమైన తెలంగాణా ప్రజాసమితి కార్యవర్గం కోరినదని శ్రీ సత్యనారాయణరెడ్డి ప్రకటించారు. శ్రీ పురుషోత్తమరావు విధానసభ సభ్యత్వానికి రాజీనామా చేయాలని అధ్యక్షుడు దేవర్ సోపోటులో జరగబోయే సమావేశం

పంచాంగం

బుధవారం, మార్చి 13

స్వస్తిశ్రీ శార్వరీనామ సంవత్సర ఫాల్గుణ శుక్ల పంచమి ఉదయం గం. 8.54 నిముల వరకు. తదుపరి షష్ఠి విశాఖ సాయంకాలం గం. 5.48 నిముల వరకు. తర్వాత అనూరాధ పర్యంతం రాత్రి గం. 9.11 నిముల నుండి గం. 11-47 నిముల వరకు.

ఉదయము కొత్తధాన్యాహారము, పొరంకమునకు, ప్రయాణములకు, ఉద్యోగ ప్రయత్నములకు, గృహప్రవేశమందు హర్షములకు, శుభము.

మధ్యాహ్న సాయంసమయము క్రీడారంగ సంబంధవిషయములకు, బహిరంగపథకములకు, అశుభము.

వ్యాపారరంగం.. నెండి బంగారములు స్టాకులు, షేరు యథాతథముగా నుండును హామీలు, హామీగింజలు, ధర హెచ్చును వ్రత్తి, జనసామాన్య ధర తగ్గును.

ఆంధ్ర భూమి

బుధవారం 13, మార్చి 1974

కేరళ రాజకీయాలు

కేరళ రాష్ట్రం క్రమంగా రాజకీయ అస్థిరత వైపు దిగజారిపోతున్న సూచనలు మళ్ళీ కానవస్తున్నాయి. ముస్లింలీగ్ ఇంచుమించు రెండుగాచీలిపోయినట్టే. ఆదివారంనాడు కాలికట్‌లో జరిగిన లీగ్‌సమావేశం అనంతరం కేరళ ముస్లింలీగ్ నాయకుడు మహమ్మద్ కోయాగారు "మాది క్రమశిక్షణగల పార్టీ" అని ప్రకటించినప్పటికీ ఆయనప్రకటనలో అంత నిజం లేదని మర్నాడే తేలిపోయింది. సోమవారంనాడు విధానసభలో జరిగిన సంఘటనలు ఇందుకు నిదర్శనం. అనుబంధ పద్దులపై వోటింగ్‌లో ముస్లింలీగ్‌లోనిఒక వర్గం పాల్గొనలేదు. ఇలా వోటింగ్‌ను బహిష్కరించిన వర్గంలో పార్టీ చీఫ్‌విప్ కూడా ఉన్నారు.

మొరార్జీ నారు. అప్పుడే అధికార పక్షానికి పెద్ద సంకటమే ఎదురైనది. ప్రభుత్వపక్ష నాయకులు ఆందోళనతో తలలు లెక్కించడం మొదలుపెట్టారు. ఉపన్యాసాలలో ఈ సంకటాన్ని గురించిన ప్రస్తావన ప్రముఖంగా కనిపించినది. ముఖ్యమంత్రితన సమాధానంలోకూడా ముఖ్యంగా ఈ ప్రస్తావనే తెచ్చారు. ఇంతలో లీగ్‌లోని మంత్రివర్గ పక్షం సభ్యులు సభలోకి వచ్చారు. వోటింగ్ జరిగింది. లీగ్‌లోని తిరుగుబాటువర్గం గైర్‌హాజరైనప్పటికీ అనుబంధ పద్దులకు పదివోట్ల మెజారిటితో అమోదం లభించినది ముఖ్యమంత్రి అచ్యుతమీనన్‌గారు సంతసించారు.

అసలు ఈ తగాదా లీగ్‌కు, కాంగ్రెస్‌పార్టీకి మధ్య కొంతకాలంగా సాగుతున్నది. కేరళ మిశ్రమ ప్రభుత్వంలో ప్రధాన భాగస్వాములు వారిద్దరే. కాంగ్రెస్‌పార్టీ పెత్తందారు ధోరణిని అవలంబిస్తున్నదని లీగ్ ఫిర్యాదు. ఆ విషయంలో లీగ్ సభ్యులందరి అభిప్రాయం ఒక్కటే, దానికి ఒక విరుగుడును కూడా కనిపెట్టారు. హోమ్‌శాఖను కాంగ్రెస్ మంత్రి శ్రీ కరుణాకరన్ అధీనంలో నుండి తప్పించి ముఖ్యమంత్రి చేపట్టాలనేది. కాని కాంగ్రెస్ అందుకు అవకాశం ఇస్తుందా? ముఖ్యమంత్రి కాంగ్రెస్‌ను కాదని చర్య తీసుకోగల స్థితిలో ఉన్నారా? అది కుదిరేపనికాదు ఆ విషయం లీగ్‌లోతిరుగుబాటు వర్గానికి కూడా తెలుసు కనుక వారు మూలానికే ఎసరు పెట్టాలని చూస్తున్నారు. కాని మంత్రి వర్గంలో ఉండి అధికార ఫలాలను అనుభవిస్తున్నవారికి అది ఇష్టంలేదు మంత్రివర్గంనుండి వైదొలగి మిశ్రమ ప్రభుత్వ పతనానికి రంగం సిద్ధం చేయాలన్న వాదంతో వారుఏకీభవించడంలేదు ఈరెండు వర్గాలమధ్య ఈ అంశంపై ఏర్పడిన భేదాభిప్రాయాలు క్రమంగా పెరిగి పార్టీ ఇంచుమించు రెండుగా చీలిపోయింది. రాజ్యసభకు అభ్యర్థిని ఎంపిక చేసే విషయంలో, అనుబంధ పద్దులపై వోటింగ్ విషయంలో జరిగిన తతంగం ఇందుకు నిదర్శనం.

కాంగ్రెస్‌పార్టీగురించి లీగ్‌కు కొన్నిఫిర్యాదులున్నమాటనిజమేనని ముఖ్యమంత్రి స్వయంగా విధానసభలో అన్నారు. అయితే ఆ ఫిర్యాదులను పరిష్కరించాలనే కోరుతున్నాముగాని కాంగ్రెసుతో తెగతెంపులను కోరడం లేదని కోయాగారు తనకు చెప్పారని కూడా అన్నారు. ఈ ఫిర్యాదుల పరిష్కారానికి లీగ్ ఒక కమిటీని వేసినది. అయితే ఆ కమిటీ వేసిన విషయం ముఖ్యమంత్రికి పత్రికల వార్తలనుబట్టి మాత్రమే తెలిసిందట అధికారకమైనసమాచారం అప్పటికి ఇంకా అందలేదు. అయినా వివాదాలపరిష్కారానికి ఇదంతా ప్రజాస్వామిక పద్ధతిలో జరుగుతున్న ప్రయత్నమని వర్ణించారు.

కావచ్చు. ఇప్పటి గండం గడిచిందిగనుక ఇక ఎంచెప్పినా చెల్లుతుంది మిశ్రమపక్ష భాగస్వాముల మధ్య విభేదాలేర్పడ్డందుకు ప్రతిపక్షాలు సంతోషించడమెందుకో అని హేళన చేసినా చెల్లుతుంది. ఇదంతా దినదిన గండం నూరేళ్లాయుష్షు అనే సామెతను పోలిన వ్యవహారం. ప్రభుత్వం నిలకడగా ఉండటానికి పదవీ వ్యామోహం ప్రధాన కారణమైంది ఇతర నిర్మాణాత్మకమైన అంశాలేమీలేవు. లీగ్ వైదొలగితే ప్రభుత్వ పతనం ఖాయం. అందుచేత వారిని బుజ్జగించడానికి కాంగ్రెస్ కొన్ని యత్నాలు చేస్తుంది. అధికారంలో నుండి వైదొలగితే భవిష్యత్తు అయోమయం. పైగా ఉత్తరప్రదేశ్‌లో వోటర్లు బొత్తిగా నిరాదరణ చూపించారు. అధికారంపోయిన తర్వాత ప్రజాభిమానం నిలుపుకోవడం చాలా కష్టం. అదీగాక ఈ వివాదంలో అంత సైద్ధాంతిక సమస్యలేమీలేవు. పదవిపోయినా ఆశయాలకోసం ప్రాకులాడుదామను కోడాని కేమీలేదు. వ్యర్థంగా పదవులు పోగొట్టుకోవడం దేనికి? లీగ్‌లో తిరుగుబాటు వర్గానిది పైచేయిగాఉంటే గట్టిచిక్కువచ్చేది. కానిప్రస్తుతం వారిది పైచేయిగాలేదు, కాని ఎటు తిరిగి ఏమి వస్తుందని ఊహించడం కష్టం అనవసరం. గడచినంతకాలం గడుస్తుంది. ఏ పార్టికి కలిగే నష్టమేమీలేదు. ప్రజల సంగతి ఎవడికి పట్టింది?

ఎన్. జి. ఆర్. ఐ. లేడీస్ క్లబ్ సాంస్కృతిక ప్రదర్శనం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 12

జాతీయ భూ భౌతిక పరిశోధనాసంస్థ (ఎన్. జి. ఆర్. ఐ.) లేడీస్‌క్లబ్ ఆధ్వర్యంలో గత సాయంకాలం సాంస్కృతిక కార్యక్రమం జరిగినది.

సంస్థ డైరెక్టర్ డాక్టర్ హరినారాయణ్ సతీమణి శ్రీమతి సోదరి నారాయణ్ అధ్యక్షతన ఇదివరలనే యీలేడీస్ క్లబ్ ఏర్పాటు చేసారు శ్రీమతి గుహ ప్రధాన కార్యదర్శి శ్రీమతి నిర్మలా శ్రీ కార్యదర్శి సాంస్కృతిక కార్యదర్శి, శ్రీమతి ఎ నేగి కోశాధికారి.

డాక్టర్ హరినారాయణ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు "సెకండ్ సాంర్‌డే" నాటిక పేక్షకులను కడుపులు నవ్వించినది. రాధాకృష్ణ నృత్యం, "పెళ్ళి కూతుళ్ళు" ఫ్యాన్సీ డెస్ బాలా బాగున్నాయి

దుండిగల్‌లో కల్లు దుకాణంలో నిల్వచేసిన చక్కెరబస్తాలు జప్తు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ మార్చి 12

దుండిగల్‌గాని ఒక కల్లు దుకాణంలో అక్రమంగా దాచి ఉంచిన చక్కెర బస్తాలను స్థానిక పౌరులకు సహాయంతో పోలీసులు స్వాధీనపరచుకున్నారు. మేడ్చల్ సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ జనార్దనరెడ్డి ఈ కేసు ఎర్పాటు చేస్తున్నారు.

నేటి నుండి నేషనల్ కార్బన్ కంపెనీ సిబ్బంది నిరాహార దీక్ష

హైదరాబాద్, మార్చి 12

వేతనాలస్కేళ్ళు సవరణ, కరువుభత్యం హెచ్చింపు తదితర కోర్కెలపట్ల యాజమాన్య వర్గం ప్రదర్శిస్తున్న మొండి వైఖరికి నిరసనగా జూలాలిలోని నేషనల్ కార్బన్ కంపెనీ కార్మికసంఘం ఫ్యాక్టరీ గేటు వద్ద రేపు ఉదయం 7 గంటల నుండి సంతులబారీ నిరాహార దీక్ష ప్రారంభిస్తుందని కార్మిక సంఘం అధ్యక్షుడు, రాష్ట్ర ఐ.ఎన్.టి.యు.సి. అర్బనైజింగ్ కార్యదర్శి శ్రీ ఎస్. ఆర్. మల్లేశ్ ప్రకటనలో తెలిపారు.

సిబ్బంది సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. ప్రకాశ్, కార్యవర్గ సభ్యుడు శ్రీ ఎల్. పి. నరసింగరావు సంతులబారీ నిరాహార దీక్ష తొలిరోజులో ఉంటారని ఆ ప్రకటనలో చెప్పారు.

స్థాయిని పెంచడానికి పునశ్చరణ తరగతులు

ప్రిన్సిపాల్స్ సమావేశం సూచన

(ఆంధ్రభూమి విలేకరి)

విశాఖపట్టణం, మార్చి 12

విద్యా పరిశోధన శిక్షణ రాష్ట్ర సమితి ఇక్కడ ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రిన్సిపాల్స్ సమావేశం యువ అధ్యాపకులకై పునశ్చరణ తరగతులను ఏర్పాటుచేయాలని కోరినది.

మూడురోజులు జరిగిన ఈ సమావేశానికి మూడు విశ్వవిద్యాలయాల కళాశాలల ప్రిన్సిపాల్స్ పలువురు హాజరయినారు. కళాశాలలో బోధనను అనుభవజ్ఞులయిన లెక్చరర్లు పర్యవేక్షించాలని కళాశాలల పాలన వ్యవహారాలలో ప్రిన్సిపాల్స్ ప్రజాస్వామికంగా వ్యవహరించాలని అమలు తీసుకొనే నిర్ణయాలు సీనియర్ లెక్చరర్లకు కొన్ని అధికారాలను ఇవ్వాలని ఈ సమావేశం కోరినది కళాశాలల్లో రద్దీని తగ్గించాలని విద్యార్థుల సంఖ్యను నేయికి పరిమితంచేయాలని ఉపాధి అవకాశాలు కల్పించాలని కోర్కెలను పరిశీలించి చర్యలు గొప్పలబ్యాగా బోధనకు పరిపక్వత చేయాలని కూడా ఈ సమావేశం సూచించినది.

అమెరికా నౌకాదళం ఉనికిపట్ల ఆందోళన

తీరదేశాలు అగ్రరాజ్యాలుఒప్పందంకుదుర్చుకొనే ప్రతిపాదనపట్ల స్వరణ్‌సింగ్ సుముఖత

న్యూఢిల్లీ, మార్చి 11 (పి.టి.ఐ)

హిందూ మహాసముద్రంలో అమెరికా నౌకాదళం శాశ్వత ఉనికికి ఎదురుతున్న యత్నాలపట్ల భారతదేశం నేడు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.

ఈ పరిణామాలవల్ల ఈ ప్రాంతంలో శాంతి భద్రతలకు ముప్పురాబట్టే ప్రమాదం కలదని లోక్‌సభలో సభ్యులు వ్యక్తంచేసిన అభిప్రాయాలతో విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ ఏకీభవించారు. హిందూ మహాసముద్రంలో నౌకా స్థావరాల నిర్మాణానికి పూనుకోకుండా పరస్పర అంగీకారంద్వారా సరోధించడానికై తీరదేశాలు అగ్రరాజ్యాలమధ్య ఒక ఒప్పందం కుదుర్చుకోవడానికై చర్చలు ప్రారంభించడానికి భారత ప్రభుత్వం సుముఖంగా ఉన్నదని ఆయన అన్నారు

హిందూ మహాసముద్రం ఇదివరకే ఉన్నతమ యుద్ధనౌకలను రేరడానికై అణ్వస్త్రాలుగల విమాన వాహక నౌక 'కిట్టిహాక్'ను అమెరికా ప్రభుత్వం పంపడాన్ని ప్రభుత్వం దృష్టికితీసుకు సభ్యులు ప్రవేశపెట్టిన సావధాన తీర్మానాలకిసమాధానమిస్తూ స్వరణ్‌సింగ్ పై విధంగా చెప్పారు.

డీగోగార్షియా ద్వీపంలో నౌకా స్థావర నిర్మాణానికి యత్నాలు కిట్టిహాక్ నౌకను హిందూ మహాసముద్రానికి పంపడం ఇవన్నీ చూసే అమెరికా యుద్ధ నౌకలు హిందూమహాసముద్రంలో చాలా కాలం తిష్ఠవేసేట్టు ఉన్నాయని శ్రీ స్వరణ్‌సింగ్ అన్నారు

సాటాపూర్‌కు చెందిన ఇద్దరువ్యక్తుల డిటెన్షన్

హైదరాబాద్ మార్చి 12

నిజామాబాద్‌జిల్లా సరిహద్దు దాటించి మహారాష్ట్రంలోకి ఆహారధాన్యాలను అక్రమంగా రవాణాచేస్తున్నాడన్న ఆరోపణపై బోధన్ తాలూకా సాటాపూర్‌కు చెందిన పాలపు శేషయ్య, సలీమ్‌ఖాన్‌ను అంతరంగిక భద్రతా చట్టం క్రింద అరెస్టు చేసారు.

గార్డులవేతన స్కేళ్ళపై లోక్‌సభలో వివరణ

న్యూఢిల్లీ, మార్చి 12 (పి.టి.ఐ)

మూడవ పే కమిషన్ సిఫార్సులతో రైల్వే ఉద్యోగులతోసహా రెండు-మూడు వాలుగవ తరగతి కేంద్ర ప్రభుత్వోద్యోగులకు సంబంధించిన సిఫార్సులను సూత్రంగా అంగీకరించడానికి ప్రభుత్వం నిర్ణయం గైకొన్నదని నేడు లోక్‌సభలో రైల్వేల ఉపమంత్రి శ్రీ మహమ్మద్ వజీరుద్దీన్ ఒక ప్రశ్నకు ఇచ్చిన సమాధానంలో తెలియజేశారు.

గార్డులకుసవరించిన వేతనాలస్కేళ్ళను ఆ నిర్ణయానుసారం ప్రభుత్వం ప్రకటించినదని ఇతర శాఖలలో లేదా అదే శాఖలోని ఇతర తరగతులతో సమానం చేయడమనే కారణంగా పే కమిషన్ సిఫార్సు చేసిన వేతనాల స్కేళ్ళను మార్చివట్టయితే అనేక సమస్యలు దారి తీసుందని లిఖిత పూర్వక సమాధానంలో చెప్పారు.

రైల్వేబోర్డులో సిబ్బందికి ప్రాతినిధ్యం ఇవ్వాలని వాజపేయి సూచన

న్యూఢిల్లీ, మార్చి 11 (పి.టి.ఐ)

రైల్వే కార్మికులు, రైల్వే సిబ్బందికి మధ్య సత్సంబంధాలను పూడ్చాలని, వివిధ పదేశాలలో రైల్వే సర్వీసు కమిషనులను నెలకొల్పవలసిన మా బాధ్యత ఉందని వేదుల లోక్‌సభలో శ్రీ ఎ.బి. వాజపేయి చెప్పారు.

రైల్వే బడ్జెట్‌పై కొనసాగిన చర్చలో శ్రీ వాజపేయి మాట్లాడుతూ, రైల్వే సిబ్బందికి రైల్వే బోర్డులో ప్రాతినిధ్యం ఉండాలని చెప్పారు

మూడవ తరగతి ప్రయాణీకుల ఇక్కట్లు వర్ణనాతీతమని చెబుతూ, టిక్కెట్ కొన్న ప్రతి ప్రయాణీకునికి రిజర్వేషన్‌లో సీటు లభించే హామీ ఉండాలనీ, రాత్రిపూట ప్రతి ఒక్కరికి సీసర్‌బెర్త్ కేటాయించాలని అయన సూచించారు.

అంతకుముందు శ్రీ జగన్నాథమిశ్రా (కాం) తన పసంగాన్ని కొనసాగిస్తూ చెనుకబడిన ప్రాంతాలలో కొత్త రైలు మార్గాల నిర్మాణం, దేవదర్శనంకు రైల్వే సదుపాయాలను అభినందించారు. పాట్‌ఫారమ్ టికెట్ ధర హెచ్చింపు సమర్థనీయంకాదని అయన చెప్పారు.

రైల్వేలలో ప్రసుతపు కార్మిక వివాదాలకు పాలనలో సమర్థత లోపించడమే కారణమని శ్రీ రాజా కులకర్ణి (కాం) అన్నారు.

మంత్రి తిండబూనినట్టు బడ్జెట్ ఆశాజనకంగా లేదని శ్రీ సురేంద్ర మహాపాత్ర (ఇండి) చెప్పారు

700 నుండి మొత్తం కిలోమీటర్లకు పరిమిత మధ్యే విధంగా రైలు డబ్బింగను పునర్వ్యవస్థీకరించాలని శ్రీ రామ శేఖర ప్రసాద్ సింగ్ (కాం) సూచించారు.

మూడవ తరగతి బర్త్‌ల హెచ్చింపును ఉపసంహరించుకోవాలని శ్రీ ఎ. ఆర్. కృష్ణన్ (డి.ఎం.కె) అడిగారు. దొంగతనాలను రైల్వేలకు సరిగా కలిగే నష్టం కోటి రూపాయల నష్టాన్ని తగ్గించడానికి భద్రతా చర్యలను కట్టుదిట్టం చేయాలని అయన సూచించారు.

నగరంలో రోడ్డు ప్రమాదాలలో ముగ్గురి మృతి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 12

నగరంలో గత 24 గంటలలో జరిగిన రోడ్డు ప్రమాదాలలో ముగ్గురు మృతి చెందినట్టు తెలిసింది.

పీర్జాదిగూడ వద్ద నిన్న సాయంత్రం వేగంగా వస్తున్న ఒక లారీ ఏడు సంవత్సరాల వయసుగల ఉష అనే బాలికను ఢీకొన్న పలితంగా అమె మృతి చెందినది.

గత అర్ధరాత్రి ఇబ్రహీంపట్నంలో రోడు దాటుతున్న ఒక లంబాడీ స్త్రీని కారు ఢీకొన్నది. అలంబాడీస్త్రీ అక్కడే మృతి చెందినది. కారు డ్రైవరు కారును అపకుండా వేగంగా నడుపుకుంటూ వెళ్ళిపోయాడు. పోలీసులు ఈ కారు కోసం వెదుకుతున్నారు

శంకర్‌మఠ్ వద్ద విద్యానగర్ రోడ్డుపై గతరాత్రి ఒకలారీ రిక్షాను ఢీకొన్న పమాదంలో రిక్షా డ్రైవరుతో సహా ఇద్దరు గాయపడినారు గాయపడినవారలో నీరయ్యఅనే 14 సంవత్సరాల బాలుడు గాయాలవల్ల నేడు ఉదయం మృతి చెందాడు రిక్షా డ్రైవర్ పరిస్థితి పమాదకరంగా ఉన్నది

నేటి మధ్యాహ్నం ఇసామియాబజార్ వద్ద ఒక ఆర్.టి.సి బస్సు అటో రిక్షాను ఢీకొన్న పమాదంలో అటోలోని ఇద్దరు మహిళలతో సహా మొత్తం ముగ్గురు గాయపడినారు. అదిగా మహిళలలో ఒకరి పరిస్థితి తీవ్రంగా ఉన్నదని తెలిసింది.

రామకోటి చౌరాసావద్ద ఒక కారు సైకిలుపై వస్తున్న వ్యక్తిని ఢీకొనగా అతడు గాయపడినాడు.

ప్రజాసమితి నిర్ణయం

(1వ పేజీ తరువాయి)

ఇ. మునిసిపల్ ఎన్నికలు నిష్పక్షపాతంగా కార్యవర్గం పరుత్వాన్ని కోరింది

తెలంగాణా పాంతం నుండి విధాన సభకు జరుగనున్న మూడుఉపఎన్నికలలో పోటీ గురించి నిర్ణయించడానికి బురుగుర సభ్యులతో ఒక ఉపసంహాన్ని కార్యవర్గం నియమించినది శ్రీ సత్యనారాయణరెడ్డి చెప్పారు శ్రీయుతులు బి సత్యనారాయణరెడ్డి ఎస్. హరి, శీతల్‌సింగ్‌లవ్యక్తి డి అంజనేయులు, కిషన్ రెడ్డి ఆ ఉపసంహ సభ్యులు

ఉపసంహం ఉపఎన్నికలుజరిగే మూడు నియోజక వర్గాలలో పర్యటించి నిర్ణయం గైకొంటుందని అధ్యక్షుడు తెలిపారు

ఆర్కెట్టిపేట, రామన్నపేట ఆలంపూర్ నియోజకవర్గాలలో ఉపఎన్నికలు జరుగుతాయి.

మేనెల మొదటివారంలో కరీంనగర్‌లో ప్రజాసమితి వార్షిక సమావేశాలు జరుపడానికి నిర్ణయించారు

సి.కె. చక్కెర, వస్త్రాలు రేషన్‌కోటా హెచ్చింపు మొదలైన స్థానిక సమస్యల ఆధారంగా ప్రజా ఉద్యమాన్ని నిర్మించాలని కార్యవర్గ సూచించినది

రాష్ట్ర పెరుగుదలకు అవినీతి పరమైన కాంగ్రెస్ పాలనకు వ్యతిరేకంగా విరోధిత పోరాటం సాగిస్తున్న గుజరాత్ ప్రజలకు ముఖ్యంగా విద్యార్థులకు తెలంగాణా ప్రజాసమితి పూర్తిమద్దతు పకటిస్తూ కార్యవర్గం తీర్మానం ఆమోదించినదని శ్రీ సత్యనారాయణరెడ్డి చెప్పారు.

నగరంలో రోడ్డు ప్రమాదాలలో ముగ్గురి మృతి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 12

నగరంలో గత 24 గంటలలో జరిగిన రోడ్డు ప్రమాదాలలో ముగ్గురు మృతి చెందినట్టు తెలిసింది.

పీర్జాదిగూడ వద్ద నిన్న సాయంత్రం వేగంగా వస్తున్న ఒక లారీ ఏడు సంవత్సరాల వయసుగల ఉష అనే బాలికను ఢీకొన్న పలితంగా అమె మృతి చెందినది.

గత అర్ధరాత్రి ఇబ్రహీంపట్నంలో రోడు దాటుతున్న ఒక లంబాడీ స్త్రీని కారు ఢీకొన్నది. అలంబాడీస్త్రీ అక్కడే మృతి చెందినది. కారు డ్రైవరు కారును అపకుండా వేగంగా నడుపుకుంటూ వెళ్ళిపోయాడు. పోలీసులు ఈ కారు కోసం వెదుకుతున్నారు

శంకర్‌మఠ్ వద్ద విద్యానగర్ రోడ్డుపై గతరాత్రి ఒకలారీ రిక్షాను ఢీకొన్న పమాదంలో రిక్షా డ్రైవరుతో సహా ఇద్దరు గాయపడినారు గాయపడినవారలో నీరయ్యఅనే 14 సంవత్సరాల బాలుడు గాయాలవల్ల నేడు ఉదయం మృతి చెందాడు రిక్షా డ్రైవర్ పరిస్థితి పమాదకరంగా ఉన్నది

నేటి మధ్యాహ్నం ఇసామియాబజార్ వద్ద ఒక ఆర్.టి.సి బస్సు అటో రిక్షాను ఢీకొన్న పమాదంలో అటోలోని ఇద్దరు మహిళలతో సహా మొత్తం ముగ్గురు గాయపడినారు. అదిగా మహిళలలో ఒకరి పరిస్థితి తీవ్రంగా ఉన్నదని తెలిసింది.

రామకోటి చౌరాసావద్ద ఒక కారు సైకిలుపై వస్తున్న వ్యక్తిని ఢీకొనగా అతడు గాయపడినాడు.

19న రైల్వేసిబ్బంది సభలోజార్జిఫెర్నాండెజ్ ప్రసంగం

హైదరాబాద్, మార్చి 12

తమ కోర్కెల సాధనకుగాను ఏ ప్రిల్ 10వ తేదీ తర్వాత ఏదోనొకరోజునా రైల్వే సిబ్బంది విధివధిత సమ్మెకు జరిగే అవకాశాలున్నాయి. ఈ సమ్మెకుగాను రైల్వే ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షులు జార్జి ఫెర్నాండెజ్ అధ్యక్షతన రైల్వే సిబ్బంది జాతీయ సమన్వయ కమిటీ ఏర్పడినది.

ఈనెల 19 వతేదీ సాయంత్రం ఐదు గంటలకు సికింద్రాబాద్‌లోని రైల్ నిలయం ఎదుట జరిగే బహిరంగ సభలో జార్జి ఫెర్నాండెజ్ ప్రసంగిస్తారు.

నిజామాబాద్ ముదిరాజ్ సంఘం

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్ మార్చి 12

నిజామాబాద్ ముదిరాజ్ సంఘ కార్యవర్గ సభ్యులుగా ఈ క్రింది వారు ఎన్నికైనారు

శ్రీయుతులు ఈరచిన లింగయ్య అధ్యక్షుడు, జె మోహనసార్థి వి వెంకటేశ్ వర్మ, ఎ. సాయులు (ఉపాధ్యక్షులు) ఎ. శ్రీరాములు ప్రధాన కార్యదర్శి) జె రవీందర్ కుమార్, బి బాలరాజు ఎ చిన్నయ్య పి. గంగాధర్ (సంయుక్త కార్యదర్శులు) శేషనడపి పోశెట్టి (కోశాధికారి).

స్నేహితుని భార్యపై దౌర్జన్యం జరిపిన ఇనస్పెక్టర్ అరెస్టు

హైదరాబాద్, మార్చి 12 (పి.టి.ఐ)

పోలీసు ఇనస్పెక్టర్ శ్రీ ఎం. వి ఎస్ బాబుని అరెసు చేసారు. అయనను అదనపు సెషన్ల జడ్జీ రిమాండ్ చేసారు

బాబు మలక్‌పేటలోని ఒక స్నేహితుని ఇంటిలో ఉంటున్నాడు. ఈనెల 8వ తేదీన స్నేహితుని భార్యతో అయనకు తగాదా వచ్చినది అప్పుడు స్నేహితుడు నగరంలో లేడు అపిసువసమీపం నగరం విడిచివెళ్ళారు

తగాదావచ్చినప్పుడు స్నేహితుని భార్య ఒంటిమీద కిరసనాయిలు పోసుకున్నదని అప్పుడులోపం వచ్చిన పోలీసు ఇనస్పెక్టర్ అగిపుంగీస్ అమె మీదకు పిస్తారని కిరసనాయిలతో తడిసిన అమె బట్టలు అంటుకున్నాయని చెబుతున్నారని పోలీసువారలు చెప్పారు. అప్పుడు బాబు వెళ్ళి, అమను మంటలు నుండి రక్షించడానికి పయత్నించి చేతులు కాల్చుకున్నారని, బాధితుని ఆసుపత్రిలో చేర్పించారనిపోలీసు సర్దారు చెప్పారు.

యోగాసన తరగతులు

హైదరాబాద్, మార్చి 12

కాచిగూడ నగర విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో సుల్తాన్‌బజార్‌లోని గుజరాతీ ప్రగతి సమాజ్‌లో యీ నెల 16 నుండి 31 వరకు యోగాసన తరగతులు నిర్వహింప బడతాయి. యోగాసన ఆచార్య శ్రీ ఎన్. ఆర్. దీక్షితులు యీ తరగతులను నిర్వహిస్తారు తరగతులకు హాజరు కావదలచిన వారు పతిరోజు సాయంత్రం 4-7 గంటల మధ్య కాలంలో పరిషత్ కార్యాలయంలో పేర్లను నమోదు చేసుకోవచ్చు. పరిషత్ కార్యాలయం తాన్ మాన్ పేకడీలోని శ్రీ లూనియా జైన్ ధర్మశాలలో ఉన్నది.

ఎర్రమ్ మంజిల్‌లో ట్యూటోరియల్ శిబిరం

హైదరాబాద్, మార్చి 12

నిజామ్ ఆర్టో పిడిక్ హాస్పిటల్ వినుకు భాగంలో జుబారాహిల్స్ 1వ రోడ్డులో మహిళలకు సంతాన నిరోధక శస్త్ర చికిత్స ట్యూటెక్టమీ (ఆపరేషనులు నిర్వహణకై ఒక శిబిరాన్ని నెలకొల్పినట్టు కుటుంబ నియంత్రణ సంఘం తెలియజేసింది శిబిరంలో ఉన్నంత కాలం అహారం దోవదాలు ఉచితంగా ఇస్తారు ఇక్కడి నుండి వెళ్ళే సమయంలో ఐదురూపాయల వరకూ అర్చు ఇస్తారు.

గర్భ పాతం చేయడానికి కూడా త్వరలో ఇక్కడ ఏర్పాట్లు చేస్తారు.

యువజనసంఘం

జగిత్యాల

సిద్ధిపేట దేవాలయం సింహద్వారం

అర్యా,

మీరు "ఆంధ్రభూమి"కి రాసిన లేఖ తేదీ 5 తేదీ మూడవ కాలం చదివి సిద్దిపేటలోని శ్రీ వెంకటేశ్వర దేవాలయ సింహద్వారం పునరుద్ధరణ పట్ల సంతోషం కలిగింది. సూర్యనారాయణ లేఖలోని పశ్నలు పశ్నలుగానే కాని అది హెచ్చరించడం తప్పనిసరి పన్మశ్రీ ఎస్. టి. రామారావుగారు ఆ ఉత్సవమునకు రుంతగారు అధ్యక్షత వహించినారు. పునరుద్ధరణ తర్వాత నటరత్న పద్మశ్రీ రామారావుగారు ముఖ్యమంత్రి గారికి సన్మానము జరిగినది

ఈ ప్రకటన చూసిన అనంతరము ఆనందిరు లాలా అభ్యర్థి పడినది కాని సమాధానము చేసి మీరు దీనిని సవరించ గలరని తోచుతున్నాము

ఎస్ టి ఆర్. కల్చరల్ అసోసియేషన్ సిద్ధిపేట

పోలీసు అనుబంధ పద్దులపై వోటింగ్‌లో కేరళ ప్రభుత్వం గెలుపు

(ట్రివేండ్రం, మార్చి 12 పి.టి.ఐ.)

కేరళ విధానసభలో నేడు పోలీసు అనుబంధ పద్దులపై వోటింగ్‌లో అచ్యుతమీనన్ పభుత్వం 10 వోట్ల తేడాతో నెగ్గింది. మార్క్సిస్టుపార్టీ సూచనపై జరిగిన వోటింగులో అచ్యుతమీనన్ పక్షంగా 64 వోటు వ్యతిరేకంగా 54 వోటు లభించాయి మిశ్రమ మంత్రివర్గంలో భాగస్వామ్యమయిన ముస్లింలీగ్‌లో చీలిక తెచ్చినవారు సభకు హాజరుకాలేదు.

మిగతా అనుబంధ పద్దులనుకూడా సభవారు ఆమోదించారు.

ముస్లింలీగ్‌కు చెందిన సభ్యులు మొత్తం 11 మందిలోను అరుగురు మాత్రం సభకు హాజరైనారు. వీరిలో ఇంకా మంత్రులున్నారు. మిగతా కరుగురు ఎడగుబాటుదారులకి చెందినవారని తెలిసింది ఈ ఐదుగురు కాక మరో 4 మంది సభ్యులుకూడా సభకు హాజరుకాలేదు. వీరిలో ఇద్దరు అధికారపక్షానికి చెందినవారు. మిగతా ఏడుగురు ప్రతిపక్ష సభ్యులు.

గుజరాత్ తరహా ఆందోళన రాకుండా ప్రజాఉద్యమ నిర్మాణం

కమ్యూనిస్టుపార్టీ నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 12 (పి.టి.ఐ)

అవినీతి అరికట్టడం, స్వచ్ఛమైనదిగా ప్రభుత్వాన్ని పరిపాలించడం చేయాలనీ, గతంలో పలితంగా నిత్యావసర వస్తువుల ధరలు చుక్కలు పలితాలను సమ్ముచేయాలనే ఉద్దేశ్యంతో మరియు, అధికారపక్ష నిరోధక పాలకులు గుజరాత్, తరహా ఆందోళనలు ప్రారంభించి పరిస్థితి లేకుండా నిలదొక్కుకోవడం నిమిత్తం అవినీతిపరులు తో పాటు వ్యాపారస్థీకరణ పోకడలు పెరుగుతూ మొదలైన సమస్యలపై దేశవ్యాప్తంగా ప్రజా ఉద్యమాలను నిర్మించాలని మితవాద కమ్యూనిస్టుపార్టీ సంకల్పించింది.

ఈ ఉద్యమంలో కలసి రావలసినదిగా ఇతర వామపక్ష పార్టీలకూ కాంగ్రెస్‌లోని ప్రగతి శీలురకు పార్టీ కేంద్ర కార్యవర్గం విజ్ఞప్తి చేసింది.

ఈనెల ఇరవైరాంలోసమావేశంకానున్న పార్టీ జాతీయసమితి ఆ కార్యక్రమ కార్యక్రమాన్ని నిర్ణయిస్తుంది.

యువజనసంఘం

జగిత్యాల

జనవాక్యం

జగిత్యాలలో ఆర్.టి.సి. బస్సు డిపో ఆవశ్యకత

అర్యా

మా మానవతి ఏమనగా జగిత్యాల కరీంనగర్‌జిల్లాలో వ్యాపార దృష్టిగా ప్రసిద్ధి జనసంఖ్యలోను, పెద్ద లాలూకా, జగిత్యాల పటణమునకు చుట్టు పక్కల దగ్గిపుడి, పెద్దపల్లి రాయికల్, కోరుట్ల, వేములవాడ కరీంనగర్ ఉన్నవి చుట్టు పక్కల ఉన్న ఈ పట్టణాలకు ఆర్ టి సి సౌకర్యాలు చాలా తక్కువ. ఇక్కడ కరీంనగర్‌నుండి జగిత్యాలకు దర్మపురికి, కోరుట్లకు మాత్రమే ఆర్ టి సి బస్సుల సౌకర్యమున్నది దర్మపురికి నూతనమ ఆర్ టి సి బస్సులకన్నా ప్రైవేట్ బస్సులే ఎక్కువగా ఉన్నాయి దాయి కరీంనగర్ కోరుట్ల ప్రైవేట్ బస్సులే గుంటకొండపల్లి కొత్తపల్లి నడుస్తున్నాయి పెద్దపల్లికూడా ప్రైవేట్ బస్సులేగతి ఈప్రైవేట్ బస్సులు స

వ్యవసాయ శిక్షణ కేంద్రము

రిజిస్టర్ నంబరు 4872/73 ఆం.ప్ర మహబూబ్‌నగర్

ఈ క్రింద తెలుపబడిన ఉద్యోగములకు అర్హతగల అభ్యర్థులు పై కేంద్రము యొక్క నాంచిలలో పని చేయుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి. రాష్ట్ర ప్రభుత్వములో గల వేతనములు ఇవ్వబడును. ఈ కింద తెలుపబడిన అడ్రస్‌కు రూ 1.50 యం.ఓ. చేసిగాని. సరుగుగాని 25.3.74 వరకు పొందగలరు. ఇంటర్వ్యూలో పేరుకు అయిన వారికి మూడవ తరగతి టార్జీలు ఇవ్వబడును.

ఉద్యోగము పేరు	ఖాళీల సంఖ్య	అర్హతలు
తరస్పాండెంటులు	మహబూబ్‌నగర్ మరియు వరంగల్	వ్యవసాయ పట్టభద్రులుగాని, బి ఎ బి ఎస్ సి. ఉత్తీర్ణులు. మూడునుండి ఐదు సంవత్సరముల అనుభవము యుండవలెను
సూపరింటెండెంట్లు	నిజామాబాద్. హైదరాబాద్, వరంగల్, కరీంనగర్ నారాయణపేట వనపర్తి	వ్యవసాయ పట్టభద్రులు లేక బి యస్ సి ఉత్తీర్ణులు. రెండు మూడు సంవత్సరముల అనుభవము యుండవలెను
క్లర్కులు	మహబూబ్‌నగర్, నిజామాబాద్, మెదక్, నారాయణపేట హైదరాబాద్, కరీంనగర్, వరంగల్లు	ఇంటర్ మీడియట్. పి యు సి బి.టెక్.పి లేక బి ఎస్ సి గ్రూప్ ఉత్తీర్ణులు, లేక వ్యవసాయ శిక్షణ పొందినవారు, కనీసము రోజనా శక్తి యుండవలెను.
	మహబూబ్‌నగర్, వరంగలు, హైదరాబాద్, నిజామాబాద్.	హెచ్ ఎస్ సి. పి యు సి. ఇంటర్ మీడియట్ ఉత్తీర్ణులు కావలెను

ప్రిన్సిపాల్

(R-6472)

టెండరు ప్రకటన

CENTRAL WAREHOUSING CORPORATION

(భారత ప్రభుత్వ యాజమాన్య సంస్థ)

కింద సంవత్సరాలపాటు ఆంధ్ర పదేశ్‌లోగల దిగువ సెంట్రల్ వేర్‌హౌసులలో వివిధ డిపాజిట్లు ఆహార ధాన్యాల నిల్వలు, ఎరువుల వగైరాలను నిర్వహించుటకు మరియు రవాణా చేయుటకు కంట్రాక్టరును నియమించుటకు సీలువేయబడిన పర్సెంటేజ రేటు టెండరు కోరబడుచున్నవి.

(1) కరీంనగర్ (2) మెదక్ మరియు (3) బోధన్

ఇతర వివరాలతో టెండరు ఫారాలను రు. 15/- (పదిహేను రూపాయలు మాత్రమే రొక్కంగా సంబంధిత సెంట్రల్ వేర్ హౌసుల అసిస్టెంట్-ఇన్-చార్జీలను తెల్లించి పొందవచ్చును టెండరు ఫారాలు పోస్టు ద్వారా పంపబడవు

	(1) కరీంనగర్	(2) మెదక్	(3) బోధన్
టెండరు ఫారాలు అమ్మకం ప్రారంభ మగునది	15-3-74	15-3-74	15-3-74
అమ్మకం నిలిపివేత	26.3.74వ తేది 5.00 గంటలు	25.3.74వ తేది 5.00 గంటలు	26.3.74వ తేది 5.00 గంటలు
టెండరును స్వీకరించే ఆఖరు తేది	27.3.74వ తేది మధ్యాహ్నం 3.00 గంటలు	28.3.74వ తేది మధ్యాహ్నం 3.00 గంటలు	29.3.74వ తేది మధ్యాహ్నం 3.00 గంటలు
టెండర్లు తెరిచే తేది	27.3.74వ తేది మధ్యాహ్నం 3.30 గంటలు	28.3.74వ తేది మధ్యాహ్నం [illegible]	29.3.74వ తేది మధ్యాహ్నం 3.30 గంటలు

(అన్ని) ఆహార ధాన్యాలు మరియు ఇతర తృణ ధాన్యాలను శాస్త్రీయ పద్ధతిలో నిల్వచేయుట మా ప్రత్యేకత

(మా శిక్షణ పొందిన సిబ్బందిచే నామ మాత్రపు రేట్లపై యజమానుల గోదాములలోగల నిల్వలకు క్రిమిసంహార నిరోధము చేయించబడును)

టెండర్లను సీలు కవర్లలో నుంచి కవరుపై పని పేరును వాసి సరిబడిన అధికారి నుండి పొందిన కాంపిటెన్సీ సర్టిఫికేట్‌ను జతపర్చి పంపిన సంబంధించిన సెంట్రల్ వేర్‌హౌసుల అసిస్టెంట్-ఇన్-చార్జీచే పైతెల్పిన తేది సమయాలలో స్వీకరింపబడును. మరియు విరిచే ఆ సమయంలో హాజరయ్యే టెండరుదార్ల సమక్షంలో తెరువబడును.

రీజినల్ డైరెక్టర్

టెండర్లను కోరుతూ ప్రకటన

దిగువ తెల్పిన పనులకు కేంద్ర పి డబ్ల్యు. డిలో అమోదింపబడిన అర్హతల్లో నున్న కంట్రాక్టరు మరియు రాష్ట్ర పి డబ్ల్యు. డి. ఎం. ఇ. ఎస్ మరియు రక్షణలో నమోదైన జాబితాలోని వారి నుండి భారత రాష్ట్రపతి తరపున ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, సివిల్ డివిజన్ (పి అండ్ టి), ఇంటి నెం. 8-4-847, బర్కత్‌పురా హైదరాబాదు-500027. (ఆం ప్ర) వారిచే 20-3-74వ తేదీ మధ్యాహ్నం 3-00 గంటలవరకు సీలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి.

పని పేరు	టెండరు అంచనా మొత్తం	ధరావతు మొత్తం	టెండరు ఖరీదు (వాపసు ఇవ్వబడదు)
	రు.	రు.	రు.
1. భద్రాచలంలో (అమ్మకాలు చిల్లర్ సేల్స్ ఎక్స్‌టెన్షన్ భవనమును నిర్మించుట	74,078/-	1,852/-	5/- మరియు 3 1/4 వంతున సేల్స్ టాక్స్
2. అనంతపూర్‌లో కాక్సియల్ రిపీటర్ సేవన్ భవనమును మరియు నిల్వందాన్ క్వార్టరు నిర్మించుట ఎస్. హెచ్: 2 నం. టెపు II 2 నం టెపు III మరియు 1 నం. టెపు IV క్వార్టర్లను తోపలి మరియు బయటి బాహ్య సర్వీసులతోసహా నిర్మించుట.	78,027/-	1951/-	డిట్టో
3. తోడాడులో రిపీటరు సేవన్ భవనము కాంపౌండులో 1 నం. టెపు IV క్వార్టరునిర్మించుట లోపలి మరియు బాహ్యసర్వీసులతోసహా	38,790/-	720/-	డిట్టో
4 1974-75 సంవత్సరంలో హైదరాబాదులో సిమెంట్ మరియు సీలు కనెక్షన్లు	44,745/-	1,119/-	డిట్టో

టెండరు అదేరోజు మధ్యాహ్నం 3.30 గంటలకు తెరువబడును. ధరావతు పైకాన్ని రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాచే గ్యారంటీ ఇవ్వబడిన ఏ షెడ్యూలు బ్యాంకులో నైనా డిమాండ్ డ్రాఫ్టుగా గాని లేదా డిపాజిట్ ఎట్‌కాల్ రిసీట్ రూపంలోగాని చెల్లించి నదరును టెండరు నోటు విడికవరులో పంపాలి సంబంధనలు మరియు టెండరు ఫారాలను ఈ కార్యాలయము నుండి ప్రతి సెట్‌కు రు 5/- మరియు 3 1/4% వంతున సేల్స్‌టాక్స్‌ను చెల్లించి, ప్రస్తుత రిజనల్ ఇన్‌కమ్‌టాక్స్ క్లియరెన్స్ సర్టిఫికేట్‌ను మరియు ఎన్‌లిస్టుమెంట్ ప్రూఫ్‌ను చూపించి 19-3-74వ తేదీ మధ్యాహ్నం 3.00 గంటలవరకు పొందవచ్చును

పై తెల్పిన విధంగా ధరావతు పైకాన్ని డిపాజిట్ చెయ్యని కంట్రాక్టర్ల టెండరు పూర్తిగా నిరాకరింపబడును.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు

సివిల్ డివిజన్ (పి అండ్ టి) హైదరాబాదు-500027

బ్రిటన్‌లో అత్యవసర పరిస్థితి తొలగింపు

లండన్, మార్చి 12 (ఎ పి)

గత నవంబర్ 13న పూర్వపు తన్న త్వేదిన్ ప్రభుత్వం విధించిన అత్యవసర పరిస్థితిని కొత్తగా అధికారంలోకి వచ్చిన బ్రిటిష్ లేబర్ పార్టీ మంత్రివర్గం నిన్నరాత్రి తొలగిస్తున్నట్లు ప్రకటించారు

గుప్తరోగముల చికిత్సా కేంద్రము

స్త్రీ పురుషులకు ఉత్తమోత్తమ పెండ్లికన్న ముందు లేక పెండ్లి తరువాత మీకు సంభవించిన నరముల బలహీనత లేక అంటువ్యాధులు గమనించి శీఘ్రమే దేశ్‌ముఖ్ ఎల్ ఎం ఎస్‌ను సంప్రదించండి. పూర్తి యౌవన సంపద పొందండి: నరముల బలహీనతకు ఎలక్ట్రిక్ మినహాయింపులతో చికిత్స చేయబడును



సమయం: ఉదయం 9.00నుండి 1.00వరకు సాయంత్రం 4.00నుండి 8.30గంటలవరకు

రూప్ క్లినిక్

దిల్‌షాద్‌టాకీస్ పక్కన, మొదటిఅంతస్తు సుల్తాన్‌బజార్‌రోడ్ హైదరాబాదు-ఆం. ప. గమనిక: ఆదివారంకూడా తెరచియుండును

పోర్చుగీస్ సైనిక బలాల సర్వసన్నద్ధత

లిస్బన్, మార్చి 12 (రాయిటర్)

ఆఫ్రికాలోని తన పలసంపన్న చిరకాలంగా అనుసరిస్తూ వచ్చిన విధానానికి సవాలు ఎదురై సంక్షుభితనతి ఏర్పడడంతో పోర్చుగీస్ సాయుధ బలాలను బ్యారక్స్‌లో సర్వసన్నద్ధంగా ఉంచారు.

కొన్ని మార్పులు అరగవర్చనే తీవ్రతానాలు జయబడేరాయి అదే నమయంలో నేడు మంత్రి వరం సమావేశ మవుతున్నది సైనికులు యావన్మందీ బ్యారక్స్‌లోనే ఉండాలనే ఆజ్ఞలు నేటి పగలు కొంత సడలించారు. ఆ సడలింపు పరివారం సగం మంది మాత్రం బ్యారక్స్ నుండి బయటకు వెళ్ళవచ్చు.

ఎరువుల సరఫరాకు పోలెండ్ వాగ్దానం

న్యూఢిల్లీ మార్చి 12 (పి.టి.ఐ.

ఈ సంవత్సరంలో రెండు లక్షల టన్నుల యూరియా 80 వేల టన్నుల పాస్ఫేట్, 14 వేల టన్నుల సల్ఫర్ సరఫరా చేయగలమని భారత ప్రధానిశాఖ మంత్రి ధార్‌కు పోలెండ్ విదేశాంగమంత్రి నేడు తెప్పారు

ఉభయదేశాల మధ్య ఆర్థిక సహకారాన్ని పెంపొందించుకొనే విషయంపై వారు ఉభయులూ చర్చలు జరిపారు

రైల్వే ఆస్తిఅక్రమంగా తీసుకొని వెళ్ళుతున్న లారీ జప్తు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికిందరాబాద్, మార్చి 12

రైల్వే ఆస్తిని దొంగతనంగా తీసుకొని వెళుతున్న ఒక లారీని నేడు ఇక్కడ బాకరీబాబ్ పాయింటులో అడ్డగించి స్వాధీనం చేసుకున్నారు లారీ డ్రైవరు క్లీనరుతో సహా ముగురిని రైల్వే రక్షకదళం డిటెక్టివ్‌లు అరెస్టు చేసారు.

నాగాలాండ్ యు.డి.ఎఫ్ అధ్యక్ష పదవికి షయీజా రాజీనామా

కోహిమా మార్చి 12, పి టి. ఐ.

నాగాలాండ్ యునైటెడ్ డెమొక్రాటిక్ ఫ్రంట్ (యు డి ఎఫ్) అధ్యక్షపదవికి శ్రీమతి షయీజా వాజపాయి రాజీనామా చేసినట్లు పార్టీ వర్గాలవారు చెప్పారు అయితే రాజీనామాకు కారణాలు తెలియలేదు

వరంగల్ జిల్లాలో లక్షన్నర మించి లేవీ సేకరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 12

వరంగల్ జిల్లాలో నిర్ణయించిన లక్షన్నర మించి లేవీ ధాన్యం సేకరించారు

ఈ జిల్లాలో పన్నెండు వేల టన్నుల బియ్యం లేవీ సేకరించాలని నిర్ణయించగా ఇప్పుడు దీనికంటే మూడు వందల టన్నులు అధికంగా లేవీ సేకరించినట్లు అధికార వర్గాల ద్వారా తెలుస్తుంది

రాష్ట్రంలోని మిగతా జిల్లాల కంటే ముందుగా ఈ విధంగా లక్షన్నర మించి లేవీ సేకరించిన మొదట ఈనాటి వరంగల్ జిల్లాకు దక్కింది

ముఖ్యమైన శుభవార్త

మధు చిట్ ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్

5-8-624, ఫస్ట్‌ఫ్లోర్, ఆబిడ్స్ హైదరాబాద్-1.

దిగువ తెల్పిన వేలంపాట చిట్ గ్రూపులను ప్రకటించుటకు సంతోషిస్తున్నారు.

షార్ట్ టెర్మ్ నెలసరి బాయిదా రు	గడువు (నెలలు)	చిట్ విలువ రు	లాంగ్ టెర్మ్ నెలసరి బాయిదా రు	గడువు (నెలలు)	చిట్ విలువ రు
2,000	25	50 000	1 000	40	40 000
1,000	25	25,000	500	40	20 000
500	25	12,500	250	40	10 000
200	25	5,000	125	40	[illegible]
100	25	2,500	50	50	[illegible]

గమనిక

మార్చి నెలకు షార్ట్ టెర్మ్ చిట్‌లో మెంబర్లుగా చేరటకు 16వ తేదీ ఆఖరు. మరియు లాంగ్ టెర్మ్‌లో [illegible] తేదీ ఆఖరు.

కాబట్టి, త్వరపడండి: శీఘ్రంగా చేరుటకు మా పతినిధులను కలుసుకొనండి లేక మా కార్యాలయమునకు వ్రాయండి. మీకు వెంటనే డబ్బు అవసరమైతే మీరే పాటలో గెలవవచ్చు (ఇప్పుడు చేరిన వారికి ఆశ్చర్యకరమైన బహుమతులున్నాయి)

పన్ను వ్యాపారస్థులు ఎగ్గొట్టకుండా అప్పుతీసుకున్న ఆంధ్ర పదేశ్ హైకోర్టు ఉద్యోగస్థుని ఉదంతం మీరు చదివి ఉంటారు. 1974 మార్చి 9వ తేదీన "హిందూ" దిన పత్రికలో పచురించబడిన ఆ వార్తను మేము దిగువ పచురిస్తున్నాము

"ఆంధ్ర పదేశ్ హైకోర్టులో పని చేస్తున్న ఉద్యోగి ఒక వడ్డీ వ్యాపారి వద్ద రూ 2,000/-లను అప్పుగా తీసుకొని ఇంతవరకు రు 30,000/-లు వడ్డీ రూపంగా చెల్లించినాడు అయినప్పటికి ఋణ విముక్తుడు కాలేక పోయినాడు"

"మధు"లో మీరు చేరినటయితే వ్యక్తిగా మీరు బాధ పడనవసరంలేదు వేలంకు పోజరయి, పాట పాడి మీ డబ్బును పొందండి: మీ ఋణదానికి "మధు"వాస్తవంగా "మధు" కావుతుంది

(జీతం పద్ధతిపై డెవలప్‌మెంట్ ఆఫీసరు మరియు కమీషన్ పద్ధతిపై ఏజెంట్లు కావలెను)

To day may be your lucky day

BUY A TICKET OF

MADHYA PRADESH STATE LOTTERY

You may be lucky winner of the fisrt Prize

1st Prize Rs. 1,00,000 | 2nd Prize Rs. 25,000

AND MANY OTHER PRIZES

Two Mid Draws

1st PRIZE (4) Rs. 5,000 each

2nd PRIZE (4) Rs. 1,000 each

3rd PRIZE (8) Rs. 500 each

3 PRIZES GUARANTEED IN EVERY 1000 TICKETS



స్టాకిస్టు:- NORMA (నార్మా)

బాల్, రోలర్, సిలిండ్రికల్, స్ఫెరికల్

మరియు

ఇండస్ట్రియల్ బేరింగుల స్టాకిస్టులు

మరియు అన్నిరకముల బేరింగులకు దిగుమతి దారులు డీలరు కూడా.

ఆటో మోటార్ బైక్సు ట్రాక్టర్లు స్కూటర్లు మరియు పరిశ్రమలకు ఉపయోగించుటకు ఎస్‌కెఎఫ్, ఎఫ్ ఎ ఎజ్, ఆర్ హెచ్ పి స్టేయర్ లనుండి

ఆర్ కె బాల్ బేరింగ్ కార్పొరేషన్

రాజీగంజ్, సికిందరాబాద్

యు ఎస్ ఎస్ ఆర్, జడ్ కె ఎల్ ఎఫ్ ఆర్ బి, యు ఆర్ బి, ఎఫ్ ఎల్ టి, టిమ్‌కెన్ ఎస్ బి సి, యూనిమార్క్, ఎబిసి. బిబి ఎల్ వగైరా.

టెండర్లను కోరుతూ ప్రకటన

దిగువ తెల్పిన పనులకు కేంద్ర పి డబ్ల్యు. డిలో అమోదింపబడిన అర్హతల్లో నున్న కంట్రాక్టరు మరియు రాష్ట్ర పి డబ్ల్యు. డి. ఎం. ఇ. ఎస్. మరియు రక్షణలో నమోదైన జాబితాలోని వారి నుండి భారత రాష్ట్రపతి తరపున ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, సివిల్ డివిజన్ (పి అండ్ టి), ఇంటి నెం. 8-4-847, బర్కత్‌పురా హైదరాబాదు-500027 (ఆం. ప్ర) వారిచే 20-3-1974వ తేదీ మధ్యాహ్నం 3.00 గంటల వరకు సీలు వేయబడిన ఐటమ్‌రేటు టెండర్లు కోరబడుచున్నవి.

పని పేరు	టెండరు అంచనా మొత్తం	ధరావతు మొత్తం	టెండరు ఖరీదు (వాపసు ఇవ్వబడదు)
	రు.	రు.	రు.
అదోనిలో లోపలి మరియు బయటి సర్వీసులతోసహా కాక్సియల్ రిపీటర్ సేవన్ భవనమును నిర్మించుట	1,52,395/-	3817/-	10/- మరియు 3 1/4% వంతున సేల్స్‌టాక్స్

టెండరు అదేరోజున మధ్యాహ్నం 3.30 గంటలకు తెరువబడును ధరావతు పైకాన్ని రిజర్వుబ్యాంకులో గ్యారంటీ ఇవ్వబడిన ఏ షెడ్యూలు బ్యాంకులోనైనా డిమాండ్ డ్రాఫ్టుగా లేదా డిపాజిట్ ఎట్‌కాల్ రిసీట్ రూపంలోగాని చెల్లించి నదరును టెండరువెంట విడి కవరులో పంపాలి నిబంధనలు మరియు టెండరు ఫారాలను విరి కార్యాలయము నుండి సెట్టు ఒకటికి సేల్స్ టాక్స్‌తో సహా రు 10/-లు చెల్లించి ప్రస్తుత ఖరీజనల్ ఇన్‌కమ్‌టాక్స్ సర్టిఫికేట్ మరియు ఎన్‌లిస్టుమెంట్ ప్రూఫ్‌ను చూపించి 19-3-74వ తేదీ మధ్యాహ్నం 3.00 గంటల వరకు అన్ని పనిదినాలలో పొందవచ్చును.

పై తెల్పిన విధంగా రద్దుపరుపెకాన్ని డిపాజిట్ చెయ్యని కంట్రాక్టర్ల టెండరు పూర్తిగా నిరాకరింపబడును.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్

సివిల్ డివిజన్, పి అండ్ టి, హైదరాబాదు-27.

ఆకాశవాణి

గురువారం

14-3-1974

హైదరాబాద్-ఎ

ప్రసారము 1

ఉ 6.00 వందే మాతరం 6.04 మంగళధ్వని, కార్యక్రమ వివరణ 6.10 భక్తి సంగీతం 6.40 సూక్తిముక్తావళి 6.45 రాష్ట్రగీతం 6.55 పాడి-పంట 7.04 కార్యక్రమ వివరణ 7-15 సంస్కృత పరిచయం 7.30 లలిత సంగీతం 7.40 ప్రాంతీయ వార్తలు 7.45 సంగీతశకలం 8.20 సంగీతం 9.00 ప్రసార సమాప్తి.

ప్రసారము 2

మ 11.45 మాధ్యమిక పాఠశాలలకు 12.05 సంగీతసుధ 12.20 హిందీపాఠము 12.40 కార్మికుల కార్యక్రమము 1-10 చిత్రసీమ 1.30 అరుణాచలమౌళి 1.50 వాతావరణ సూచన, 2-10 ప్రసార సమాప్తి

ప్రసారము 3

సా 5.30 అరుణాచలమౌళి 5.55 సుమధుర సంగీతం 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 ప్రాంతీయ వార్తలు 6.25 ప్రాంతీయ కథనములు 6.30 బాలబిందువు 6.45 [illegible] 7.00 [illegible] 7.15 [illegible] 7.45 చిత్రసీమ 8-00 [illegible] పరిచయం 8.15 లలిత సంగీతం 8.30 పత్రికాపఠనము 8.45 జానపద గేయాలు 9.15 [illegible] 9.30 రసమంజరి 1.00 అఖిల భారత రూపకం (విజయవాడ నుండి) లేక 10.20 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

ప్రసారము 1

ఉ 6.30 వందేమాతరం, మంగళధ్వని 6.40 ఈశ్వరి అలా తెరిచాడు యువకవాణి 7.02 కార్యక్రమావళి 7.05 లలిత సంగీతం 7.20 ప్రసంగం (ఉర్దూ) ఇంతియాజ్ 7-30 పిల్లగానా 7.50 యూనివర్సిటీ కేతల్సాకేలియే 8.10 చిత్రసీమ 8-20 పాశ్చాత్య సంగీతం 9.00 ఎస్. ఎం. రతనమంజరి దీపావళగ్ 9-50 ప్రసార సమాప్తి.

ప్రసారము 2

మ 1.45 లాఘ్వ సంగీత్ 2.00 పిల్లగానా 2.20 పిల్లగానా 2.30 ఉర్దు పాఠశాలకు ఉర్దూ సంగీతం మహాందిపాలో సి హెచ్ ఆత్మ 3.03 ప్రసార సమాప్తి

ప్రసారము 3

సా 5.30 తర్వాతకసంగీతం 5.45 చిత్రసీమ 6.10 వివిధ కార్యక్రమాలు 6.40 అపిక పసంద్ 7.02 కార్యక్రమావళి 7.05 అనగా దీపిక. సితారే 7-20 పల్లపట్టు 7-30 చారాలపారి 8-02 కార్యక్రమావళి 8.05 భజనలు 8.15 రేడియోజల్సా 8.35 బాల్యవివాహ 8.45 పార్లమెంటులో నేడు 9.00 దీపావళగ్ 9.30 స్వరంగ్ ఉర్దూలో కార్యక్రమం 10.30 ప్రసార సమాప్తి.







ఆమె మౌన అంగీకారం

ఆమెకు తెలుసు ఆయన తప్పు చేయరని, గ్వాలియర్ సూటింగు ధరించే ఆయన సాధారణ వ్యక్తి కాదు. ఆయనకు ఆమె మౌనాంగీకారం లభించింది.

గ్వాలియర్ సూటింగ్

అనుమతి పొందిన రీటేల్ డీలర్లు

జూలూరి వీరేశలింగం

టెక్స్‌టోరియం

జూలూరి మాన్షన్, మొదటి అంతస్తు, జనరల్ బజార్, సికిందరాబాద్

కచ్చతీవుపై ప్రభుత్వం ప్రకటన చెయ్యాలని రాజ్యసభలో అభ్యర్థన

న్యూఢిల్లీ మార్చి 12 (పి టి ఐ)

కచ్చతీవును శ్రీలంకకు అప్పగించడానికి భారతదేశం నిర్ణయం గా కొనివచ్చిన రిలీ మండ పెలువడే వరకు ఇటీవల ప్రకటించిన జాబితాపై ప్రభుత్వం స్పష్టీకరించాలని నేడు రాజ్యసభలో ఆపోజిషన్ నిర్ణయిరు శ్రీ ఓ. పి. త్యాగి కోరారు.

ఈ విషయంలో ప్రభుత్వం తమిళనాడు ప్రభుత్వానికి రహస్య లేఖ వ్రాసిందనీ కచ్చతీవును శ్రీలంకకు ఇచ్చివేయడమనే యోచనపట్ల తమిళనాడు ప్రభుత్వం తీవ్రమగా అభ్యంతరం తెలిపిందని శ్రీ త్యాగి చెప్పారు శ్రీలంక ప్రభుత్వంతో విచారణలో పాదమిక సర్వే జరిపిందనీ, దమురు లలించే అవకాశాలు ఉన్నట్లు ఆ సర్వే వలి డంగా తెలిపిందని కూడా సత్యుడు పేర్కొన్నారు.

కచ్చతీవు భారతదేశానికి చెందినదనీ అందువల్ల దేశ ప్రయోజనాలకు విరుద్ధమైన నిర్ణయాన్ని ప్రభుత్వం గైకొనరాదని ఆయన కోరారు.

ఆదివాసులపైఫూస్వామి కాల్పులపట్ల ఆందోళన

మంత్రి ప్రకటన చేయాలని లోక్‌సభ స్పీకర్ ఆదేశం

న్యూఢిల్లీ, మార్చి 12 (పి.టి.ఐ)

ధనబాద్ పరిసరాల ఇటీవల ఒక ఫూస్వామి కాల్పులు జరిపి ఒక ఆదివాసి బాలుని, వ్యవసాయ కార్మికుని దంపతులిద్దరి నంబలనాపై సభలో ఒక ప్రకటన చేయాలని హోమ్‌మంత్రిని లోక్‌సభ స్పీకర్ నేడు ఆదేశించారు

షెడ్యూల్డ్ కులాలు, తెగల ప్రజలకు రక్షణ కల్పించే బాధ్యత కేంద్రానిదే కాబట్టి ఆ అంశం కేంద్ర ప్రభుత్వ అధికార పరిధి లోనిదేనని ఆ విషయాన్ని ప్రస్తావించిన శ్రీ మధుదండావతే (సోష) అన్నారు.

ఆదివాసులపైన, కూలిలేని కార్మికులపైన బీహార్ ఫూస్వాములు కాల్పులు జరిపిన సంఘటన ఇది మొదటిదికాదని ఆయన అన్నారు.

అటువంటి సంఘటన జరిగినప్పుడల్లా ప్రభుత్వం ప్రకటన చేయాలని పి. పి. ఐ నాయకుడు ఇంద్రజిత్ గుప్తా సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వం నుండి సమాచారం సేకరించగలదని హోమ్‌శాఖామహామంత్రి రామ్‌నిథాన్‌మిర్జా చెప్పారు.

ఐదవ ప్రణాళికలో విద్యుదుత్పాదనలక్ష్యంపై పునః పరిశీలన

రాజ్యసభలో మంత్రి కె.సి. పంత్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 12 (పి టి ఐ)

ఐదవ ప్రణాళికా కాలంలో అనధికారంగా 1 65 50 000 కిలోవాట్ల విద్యుద్శక్తిని ఉత్పత్తి చేయాలన్న లక్ష్యాన్ని సాధించడ కలమా అనే అంశాన్ని నిర్ణయించడంకోసం విద్యుదుత్పాదనకు సంబంధించి ప్రణాళికలో పొందుపరచిన గణాంక వివరాలను మరోసారి పరిశీలించడానికి తమ మంత్రిత్వశాఖ ప్రయత్నిస్తున్నదని ఇరిగేషన్, విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి శ్రీ కె. సి. పంత్ నిన్న రాజ్యసభలో చెప్పారు. ఈ లక్ష్యాన్ని సాధించలేనపుడు, ఇంతకన్న ఎక్కువ లక్ష్యాలను అందుకోవడం సాధ్యపడలేదని శ్రీ పంత్ చెప్పారు

శ్రీ కృష్ణకాంత్ ప్రశ్నకు మంత్రి జవాబు చెబుతూ, ఐదవ ప్రణాళికాకాలంలో అధికారంగా 1.65 50.000కిలోవాట్ల విద్యుదుత్పాదన లక్ష్యాన్ని సాధించడానికి బృహత్తర కృషి అవసరమని తెలిపారు.

వివిధ మంత్రిత్వశాఖలకు విడివిడిగా విద్యుదుత్పాదన కేటాయింపులు లేవా వాగ్దానములను ఉల్లంఘించడం మొదలతో మంత్రి ఏకీభవించలేదు.

7 కోట్ల లోటుతో కాశ్మీర్ బడ్జెట్

జమ్ము, మార్చి 12 (పి.టి.ఐ)

వికరంగా 6 కోట్ల 75 లక్షల రూపాయల లోటుతో కూడిన 1974-75వ సంవత్సర రాష్ట్ర బడ్జెట్‌ను జమ్ము కాశ్మీర్ ఆర్థికమంత్రి జి. ఎల్. దోగ్రా నిన్న విధానసభకు సమర్పించారు

పన్నులపద్ధతిలో సరుకుల్ల ద్వారా 2 కోట్ల రూపాయలమేర అదనపు వనరులు సమీకరించు కోవాలని సంకల్పించినట్లు ఆయన చెప్పారు.

సమితికి చమురు సమస్య నివేదించాలని నిక్సన్ కు పార్లమెంటుకమిటివిజ్ఞప్తి

వాషింగ్టన్, మార్చి 12 (రాయిటర్)

విద్యాశాఖాసమితి నిలంధ నావతిని అంతర్జాతీయులు ఉల్లంఘించారనీ కాబట్టి చమురుసరఫరా సమస్యను ప్రపంచసంస్థకు నివేదించాలని అమెరికా పార్లమెంటు విదేశసంబంధాల సంయుక్త కమిటీ నిక్సన్‌ను కోరింది.

అమెరికాకు చమురుసరఫరాపై నిషేధం విధించినందుకు ప్రతిచర్యగా అరబ్‌రాజ్యాలకు ఆహారం పదార్థాల సరఫరాను నిషేధించినందుకు పరిహారం ఉండదని కూడా కమిటీ పేర్కొన్నది.

ఆసిఫాబాద్ మండల గ్రామాభివృద్ధి అధికారుల సమావేశం

ఆదిలాబాద్ మార్చి 12

ఆదిలాబాద్ జిల్లా గ్రామాభివృద్ధి అధికారుల సంఘం, ఆసిఫాబాద్ మండలి సమావేశం ఇటీవల ఆసిఫాబాద్‌లో జరిగినది

సంఘాధ్యక్షుడు శ్రీ వి. పి. ప్రభుదాస్ అధ్యక్షత వహించారు.

పనుల జరుగుట, పదోన్నతి ఉద్యోగ నిబంధనలు, ఎత్తివేసి అలవెన్సుల వంటి సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు గైకొనాలని ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ సమావేశంలో ఒక తీర్మానం ఆమోదించారు.

గ్రామాభివృద్ధి అధికారులుగా పని చేస్తున్న మహిళలలో రిటైర్ అయినవారికి పత్యామ్నాయ ఉపాధి నదుపాయాలు కల్పించాలని కోరుతూ మరో తీర్మానం ఆమోదించారు.

ఆసిఫాబాద్, సిర్పూర్, జాంకిడి బ్లాకులకు చెందిన గ్రామాభివృద్ధి అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

పెద్దాకుల యూనిటుకు మాతవ కార్యదర్శులను ఎన్నుకున్నారు.

తెలంగాణా విద్యార్థి యువజన సంఘం

హైదరాబాద్, మార్చి 12

తెలంగాణా విద్యార్థి యువజన సంఘం అధ్యక్షులుగా శ్రీ సి. రంగదుమార్ ఉపాధ్యక్షులుగా శ్రీ డి. సాయిలు ప్రధాన కార్యదర్శిగా శ్రీ డి. పి. కయ్య, సంయుక్త కార్యదర్శిగా శ్రీ వి. హనుమయ్య అసిస్టెంట్ కార్యదర్శిగా ఎం. ఉంగయ్య ఎన్నికైనారు

బోధన్‌లో "ఇందూరు భారతి" శాఖ

నిజామాబాద్, మార్చి 12

నిజామాబాద్ జిల్లా తెలుగు రచయితల సమాఖ్య "ఇందూరు భారతి"ఈ నెల 17వ తేదీ ఆదివారం ఉదయం 11 గంటలకు బోధన్‌లో ఒక శాఖను ప్రారంభిస్తున్నది. ఈ ప్రారంభోత్సవ సభ లో ధర్మ మాలనియర్ కళాశాలలో జరుగుతుంది.

కోడి మాంసం

కేజీ ఒకటికి రు. 7-60

గ్రుడ్లు ఒక్కొక్కటి 80 పైసలు

జామీ బాజీరాన్

మ్యూరియా బార్ అండా

మొఘంపాపా మార్కెట్ లోపల

హైదరాబాదు ఫోను: 61888

(Khan & Sons)

తెల్లని బట్టలు నీరకాయ పట్టుతున్నయ్యా?

నీరకాయ రంగును అలా ఒలిచేసే పొడరు కొత్త రిన్సో

సబ్బు వాడుతూ వుండటం వల్ల మీ తెల్లని బట్టలు నీరకాయరంగు కావటం గమనించారా? అలాటి వాటిని తొలగించేది రిన్సో: డిటర్జెంట్–ఉతుకు–విధానంలో రిన్సో ప్రతిభావంతమైన ప్రగతి సాధనం. అతరాలా మిరుమిట్లు గొలిపేలా తెల్లగా చేస్తుంది అది. అతి సరసమైన ధరకు అమూల్యమైన వాణ్యత.

మిరు మిట్లు గొలిపే తెల్లని ఉతుకు కోసం రిన్సో

హిందుస్థాన్ లివర్ వారి విశిష్ట ఉత్పత్తి

ఇంతకు-RINSO.1-140 TL

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగారిచే ప్రారంభోత్సవము

పోచంపాడ్ పెస్టిసైడ్స్ ప్రైవేట్ లిమిటెడ్

ఇండస్ట్రియల్ ఎస్టేట్
కరీంనగర్

ఈ రోజు 1974 మార్చి 13వ తేదీ మధ్యాహ్నం 12-30 గంటలకు

వ్యవసాయ రంగానికి ఉపయోగకరమైన పోచంపాడు పెస్టిసైడ్స్ [క్రిమి సంహారక రసాయనములు] సంస్థను కరీంనగర్ జిల్లాకు చెందిన 40 మంది వ్యవసాయదార్లు స్థాపించాలని తలపెట్టారు. ఈ నెల 13వ తేదిన ఈ పరిశ్రమ ఉత్పత్తిని ప్రారంభిస్తుంది ఆ రోజున ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు గారు సలాంధనంగా కరీంనగర్‌లో ఈ ఫ్యాక్టరీకి ప్రారంభోత్సవం చేస్తారు. ఈ ఫ్యాక్టరీలో ఉత్పత్తి అయిన రసాయనములను విక్రయానికి ఆ రోజున ఆయన విడుదల చేస్తారు.

అత్యున్నత ప్రమాణాలతో క్రిమిసంహారక పదార్థాల వివిధ రకాలను ఉత్పత్తి చేసే ఈ సంస్థ ఈ రంగంలో పాలోను పెద్ద పారిశ్రామిక సంస్థలో ఒకటి తెలంగాణాలో భారీ ఇరిగేషన్ పథకమయిన పోచంపాడు ప్రాజెక్టు పరివాహ మండలంలో నటనడుమన పారిశ్రామికంగా వెనుకబడిన ప్రాంతంగా చెప్పదగిన మండలంలో 14 లక్షల రూపాయల ఖర్చుతో ఈ సంస్థ ఏర్పాటయినది.

ఉమ్మడి రంగం సంస్థ:-

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సంస్థ ఐన ఆంధ్రప్రదేశ్ లఘు పరిశ్రమ అభివృద్ధి కార్పొరేషన్‌కు 50% వాటాలతో 6 లక్షల రూపాయలు చెల్లించిన మూలధనంతో పోచంపాడు పెస్టిసైడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఏర్పాటు అయినది. మిగిలిన వాటాలు ఈ ఫ్యాక్టరీ ఉత్పత్తి చేసే పదార్థాలను వినియోగించుకొనే వ్యవసాయదార్లకు చెందియున్నవి. ప్రభుత్వము తమకర పెట్టుబడి సహాయక సంస్థల తోడ్పాటుతో గ్రామీణ వాతావరణంలో వ్యవసాయానికి ఉపయుక్తమైన ఈ పరిశ్రమకు వ్యవసాయ జీవనోపాధిగాగల పెద్ద కుటుంబాలు పొదుపు చేసుకొని చిన్న మొత్తాలు కూడా పెట్టుబడిగా ఉపయోగింపబడుతున్న రీత్యా ఇది ఒక అసామాన్యమైన ప్రయోగం.

ఉత్పత్తులలో వైవిధ్యం:-

బి:హెచ్.సి, డి.డి.టి, ఎండ్రిన్, మాలథియాన్, కాపర్, ఆక్సి-క్లోరైడ్, ఎండో సల్ఫాన్, కార్బారిల్ మొదలైన పెద్ద రకాల పదార్థాలను ఉత్పత్తి చేయటానికి ఈ ఫ్యాక్టరీ రెడీమేడ్ మిల్ తదితర యంత్రము లన్నిటిని సమకూర్చుకొన్నది. 4000 మెట్రిక్ టన్నుల డస్టింగ్‌పౌడర్లు, 500 మెట్రిక్‌టన్నుల నీళ్లలో కలుపదగిన పౌడరు అదనంగా 2లక్షల లీటర్ల రసాయనిక ద్రవాలను ఉత్పత్తిచేయగల పాటవాన్ని ఈ ఫ్యాక్టరీ కల్గివున్నది.

ఉపయుక్తమైన ప్రత్యామ్నాయాలు:-

ఆరోగ్యానికి హానికల్గిస్తాయనే కారణంగా క్రమేణా వదలి వేయదగిన ఎండ్రిన్‌కు ప్రత్యామ్నాయంగా ఉపయోగించదగిన ఎండో సల్ఫాన్ పదార్థాలను ఉత్పత్తి చేస్తూ వ్యవసాయదార్లకు అందించాలని ఈ ఫ్యాక్టరీ సంకల్పించింది హెరాథియాన్ ద్రవాన్ని, డస్టింగ్ పదార్థాల ఉత్పత్తిని గంధకాన్ని పొడిగా చేయటానికి తగిన యంత్రాలను నెలకొల్పవలెననే ప్రతిపాదనకూడా ఈ సంస్థకు గలదు. ఉత్పత్తుల నాణ్యాన్ని పరిరక్షించుటయేగాక పరిశోధనకు అభివృద్ధి సాధనకు తగిన లేబరేటరీ [పరిశోధనా గారము] ఈ సంస్థకు వున్నది.

బ్రాండు పేరు:-

ఈ కంపెనీ తమ ఉత్పత్తులను 10% బి.హెచ్.సితో "పోచం-బెక్స్ 810"ను, 50% డి.డి.టి తో "పోచం-డెక్"ను, నీళ్లలో కలుపదగిన పౌడరు మరియు 20% ఇ.సి. ఎండ్రిన్, "పోచం-డ్రిన్" వగైరా బ్రాండు పేరులతో అమ్మకం చేస్తుంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమాన భాగస్వామిగా, కంపెనీ వ్యవసాయ భాగస్వాములతో వారి పొలాల నుండి మంచి ఫలితాన్ని పొందుటకు సాధ్యమైన క్రిమిసంహారక రసాయనములను సరఫరా చేయుటకు ఈ కంపెనీ అభిలషిస్తోంది.

జె. గౌతమ్‌రావు
చైర్మన్

జి. వి. మాధవరావు
మేనేజింగ్ డైరక్టర్

టి. శ్రీరామ్‌రెడ్డి
జాయింట్ మేనేజింగ్ డైరక్టర్

Printed by K. R. Pattabhiram, B.A.for the Proprietors of The DeccanChronicle Press 36, Sarojini DeviRoad, Secunderabad. Managing Editor and Publisher K. R. Nandagopal, L.M.E.E. Editor: Gora Sastry.